హైదరాబాద్
14-8-2023
సంపుటి:08
సంచిక: 343
పేజీలు: 4
వెల: రూ.5/-
CEO & Editor : G. PRUDHVIRAJ
RNI NO: TELTEL/2016/73311
www.samasamajam.in
# సమ సమాజం
SAMA SAMAJAM TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Warangal, Medak, Karimnagar, Kammam, Vishakapatnam, Vijayawada, Ongole

## మాటకు కట్టుబడిన వ్యక్తి సీఎం కేసీఆర్

- మాటకు కట్టుబడిన వ్యక్తి సీఎం కేసీఆర్
- ప్రాణాలకు తెగించి తెలంగాణ తెచ్చిండు
- నెలరోజుల్లోనే రైతుల రుణాలు మాఫీ చేస్తాం
- ఇబ్రహీంనగర్‌లో ఆర్థిక మంత్రి హరీశ్‌రావు

చిన్నకోడూరు/అడ్డగుట, ఆగస్టు 13: ప్రతి సందర్భంలోనూ ఇచ్చిన మాటకు కట్టుబడిన వ్యక్తి సీఎం కేసీఆర్ అని ఆర్థిక మంత్రి హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ కోసం కొట్లాడినపుడు 'రాష్ట్రం వచ్చుడో, కేసీఆర్ చచ్చుడో', 'అయితే జైత్రయాత్ర, లేదంటే నా శవయాత్ర' అని ప్రాణాలకు తెగించి, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని కొనియాడారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం ఇబ్రహీంనగర్ గ్రామంలో ఆదివారం పలు అభివృద్ధి పనులకు మంత్రి హరీశ్‌రావు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నాడు




2లో

## భూమి ఆక్రమిస్తున్నారని..



- దంపతుల ఆత్మహత్యాయత్నం
- పురుగు మందుతాగుతూ సెల్ఫీ వీడియో
- ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు

నర్మెట: తమ పట్టాభూమి ఆక్రమణకు గురవుతోందని మనస్తాపం చెందిన భార్యాభర్తలు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ దంపతులు పురుగు మందు తాగుతూ సెల్ఫీ వీడియో తీసు కోవడం కలకలం రేపింది. జనగామ జిల్లా నర్మెట మండలం సూర్యబండతండాలో ఆదివారం ఈ ఘటన జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. తండాలో ఇరువర్గాల మధ్య కొంత కాలంగా భూ వివాదం నడుస్తోంది. 257, 258, 259, 263 సర్వే నంబర్లలో అసైన్డ్ భూమి తో పాటు పట్టాభూమి ఉంది.ఇందులో భూక్య ఈర్యా, మేగ్యా, కిష్ట, మోహిలా సోదరులకు 258 సర్వే నంబర్‌లో 12.18 గుంటల పట్టాభూమి ఉంది. వీరికి 12 మంది వారసులు ఉన్నారు. మరోవర్గంలో భూక్యా పాపా వారసులు చంద్రు, లక్ష్మా, సక్రు, రాములు, జయరాంలకు 257 సర్వేనంబర్ లో పట్టా భూమితో

2లో

## ఆరోగ్య రంగానికి అనారోగ్యం

2లో

- మోదీ ప్రభుత్వ పుణ్యమే.. ఎయిమ్స్‌లనూ వేధిస్తున్న వైద్యుల కొరత: ఖర్గే
- యూపీఏ హయాంలోనే అధోగతి: మాండవీయ



న్యూఢిల్లీ, ఆగస్టు 13: మోదీ ప్రభుత్వ హయాంలో దేశంలో ఆరోగ్య రంగం అనారోగ్యం పాలైందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. చివరికి అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థలు (ఎయిమ్స్‌లు) కూడా సిబ్బంది కొరతతో సతమతమవుతున్నాయన్నారు. ట్విట్టర్ ద్వారా ప్రధాని మోదీని ఖర్గే లక్ష్యంగా చేసుకున్నారు. దేశంలో 19 ఏఐఐఎంఎస‌లు వైద్యులు, సిబ్బంది కొరత ఎదుర్కొంటున్నాయని మీడియాలో వచ్చిన ఒక వార్త ఆధారంగా ఆయన ఈ విషయం వెల్లడించారు. "దోపిడీ, అబద్ధాలు దేశాన్ని అనారోగ్యం పాలు చేశాయి. మోదీ ప్రతి మాటలోనూ అబద్ధం దాగి ఉంది.. ఎన్నో ఏఐఐఎంఎసలను ఏర్పాటు చేశామని ప్రభుత్వం ఘనంగా చెబుతోంది.. కాని నిజం

## టమాటా:39!

హైదరాబాద్ టమాటా ధర కొండ దిగుతోంది. హైదరాబాద్‌లో ఒకానొక దశలో కిలో రూ.180 వరకూ వెళ్లిన ధర.. ప్రస్తుతం ప్రజలు ఊపిరి పీల్చుకునే స్థాయికి చేరింది. నగరంలోని రైతు బజార్‌లో ప్రస్తుతం లోకల్, హైబ్రిడ్ రకాల టమాటా కిలో రూ.39కి దొరుకుతోంది. రిటైల్ దుకాణాలు, కాలనీల్లో కిలో రూ.50-60కి విక్రయించారు. రానున్న రోజుల్లో ధర మరింత తగ్గుతుందని మార్కెటింగ్ అధికారులు చెబుతున్నారు.జూన్‌లో కురిసిన భారీ వర్షాల కారణంగా తెలంగాణ, ఏపీ, మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీసగఢ్‌లో సాగు చేసిన టమాటా పంట దెబ్బతింది.

## ఒకే దెబ్బకు రెండు సరిహద్దులపై నిఘా



2లో

- వాయుసేనలోకి హెరాన్ మార్క్-2 డ్రోన్లు
- ఏకంగా 36 గంటలపాటు ఎగిరే సామర్థ్యం



## జనం మేల్కొన్నారు.. జగన్ పారిపో

- కొండలపై దేవుళ్లే ఉండాలి.. దెయ్యాలు కాదు
- అరాచకం ఆగాలంటే ఈ సీఎం మళ్లీ రాకూడదు
- కేసుల కోసం ఢిల్లీలో మోకరిల్లుతున్నారు
- స్టీల్‌ప్లాంట్‌పై ప్రధానితో విభేదించా
- జనసేనను అధికారంలోకి తీసుకొస్తే
- ఆయన కాళ్లు పట్టుకుని కాపాడుకుంటా
- రూ.300 కోట్ల విలువైన ఆస్తి కోసం
- తెలంగాణ సీఎంతో జగన్ లాలూచీ
- సీఎం పదవి తీసుకోవడానికి నేను సిద్ధం
- అయితే అది కావాలనుకుంటే రాదు
- కాలమే అన్నీ నిర్ణయిస్తుంది: పవన్


విశాఖపట్నం: రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే జగన్ ప్రభుత్వం మారాలని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. అరాచకం ఆగాలంటే జగన్ మళ్లీ రాకూడదని స్పష్టం చేశారు.. ఏపీలో జనసేనకు స్వాగతం పలకాలని కోరారు. జనం బాగుండాలంటే జగన్ పోవాలన్నారు. వారాహి యాత్రలో భాగంగా ఆదివారం రాత్రి విశాఖపట్నం నగర పరిధిలోని పాతగాజువాక జంక్షన్‌లో ఆయన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. జగన్ ముద్దులు పెడుతూ, తల నిమురుతుంటే అంతా దేవుడనుకున్నారని, కానీ ఆయన దెయ్యమని, ఈ రాష్ట్రాన్ని పీడించుకు తింటున్నాడని ధ్వజమెత్తారు. వ్యవస్థలన్నిటినీ నాశనం చేశాడని,

2లో

## కాంగ్రెస్‌లోకి చంద్రశేఖర్

### ఇంటికి వెళ్లి ఆహ్వానించిన టీపీసీసీ చీఫ్

- లక్ష కోట్ల దోపిడీకి పాల్పడ్డ సీఎం కేసీఆర్
- కాంగ్రెస్ రాగానే రూ.2 లక్షల రుణమాఫీ
- రైతులు రూపాయీ చెల్లించొద్దు: రేవంత్
- బీజేపీ, బీఆర్ఎస్‌ది ఫెవికాల్ బంధమే



2లో

వికారాబాద్/హైదరాబాద్, : బీజేపీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి ఎ.చంద్రశేఖర్ కాంగ్రెసలో చేరనున్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆదివారం చంద్రశేఖర్ నివాసానికి వెళ్లి కాంగ్రెసలో చేరాల్సిందిగా ఆయనను ఆహ్వానించారు. మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్, వికారాబాద్ డీసీసీ అధ్యక్షుడు టి.రామ్మోహన్‌రెడ్డిలతో కలిసి వెళ్లి ఆయనతో సమావేశమయ్యారు. ఈ భేటీలో చంద్రశేఖర్‌కు కాంగ్రెసలో ఎలాంటి స్థానం కల్పించనున్నారు, వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉన్న అవకాశాల గురించి వారి మధ్య చర్చకు వచ్చింది. ఈ నెల 18న ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమక్షంలో చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ముహూర్తం ఖరారైంది. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ రూ.లక్ష కోట్ల దోపిడీకి పాల్పడ్డారని ఆరోపించారు. దళితుల భూములను రకరకాల రూపాల్లో 35 లక్షల ఎకరాలను బీఆర్ఎస్ ప్రభుత్వం దోచుకుందని, ప్రభుత్వమే కబ్జాకోరుగా మారి భూములను అమ్ముకుంటోందని ధ్వజమెత్తారు. బీజేపీ,. బీఆర్ఎసది ఫెవికాల్ బంధమేనని, ఈ విషయంలో ఎటువంటి అనుమానాలూ

# సంపాదకీయం

## మాయాబజార్

## 'ప్రియదర్శిని'కి మూలమిదిగో!

తెలుగు సినిమా చరిత్రలో 'మాయాబజారు' సినిమాది ఒక విశిష్ఠమైన స్థానం. ఆ సినిమాకు మూల కథ ఎక్కడి నుండి వచ్చిందనే ప్రశ్నకు సమాధానంగా– అది 1925లో (మొదటసారిగా 'మాయాబజారు' మూకీ సినిమాగా హిందీలో రూపందాల్చిన సంవత్సరం) ఒక జానపద కథ నుంచి రూపం దిద్దుకుని, కాలంతో పెరుగుతూ వచ్చి, చివరి రూపంగా మనకు తెలుగులో 'మాయాబజారు' అయి, అక్కడితో మరింక పెరిగేందుకు అవకాశమేమీ లేక ఆగిపోయింది అని చెప్పుకోవడం జరుగుతూ ఉంటుంది సాధారణంగా. ఈ సందర్భంగా మనకు తెలియాల్సిన ఒక మంచి సంగతి ఏమిటంటే 'శశిరేఖాపరిణయము' అనే పేరుతో ఒక పద్యకావ్యం, 19వ శతాబ్దం నాటిది, అన్నివిధాలా 'మయాబజారు' సినిమా కథను పోలినది ఒకటి తెలుగు సాహిత్యంలో ఉంది. ఈ కావ్యం రచించిన కవి పేరు రత్నాకరం అప్పప్పకవి. ఘటోత్కచుడు శశిరేఖను నిద్రిస్తున్నదానిని నిద్రిస్తున్నట్లు గానే మంచంతో సహా తెచ్చి అడవిలో తమ నివాసానికి చేరువనే దించి, తమ్ముడైన అభిమన్యునికి సంగతి చెప్పి, ద్వారకలో తాను నిర్వర్తించవలసిన పనికోసం తిరిగి వెళ్ళిపోతాడు. నిద్ర నుంచి మేల్కొన్న శశిరేఖ ఆశ్చర్యంగా తనలో తాను అనుకున్న సంగతులు పై పద్యం. 'శశిరేఖాపరిణయము' చదవడం మొదలుపెట్టిన వాళ్ళకు, అప్పప్పకవి కవిత్వం చాలా సరళమైన మాటలతో, మంచి ధారతో కూడుకున్నదిగా తెలుసుకోవడానికి ఎక్కువ సమయం పట్టదు. పై పద్యంలో కూడా దాదాపు ప్రతి పాదంలోనూ అందమైన తెలుగు జాతీయాలున్నాయి. 'ముంగొంగు మూట', 'నా నోము ఫలియించె', 'నళినగర్భుని వ్రాత ధారుణి యందు వ్యర్థంబు గాదు' అన్నవి అందరకూ తెలిసినవి, అర్థవంతమైనవీ అయిన ప్రసిద్ధ తెలుగు జాతీయాలకు గ్రాంథిక రూపాలు అనుకోవచ్చు. అయితే, వీటి తరువాత వచ్చే 'అద్దమున తోచు లిబ్బి చెయ్యబ్బినట్లు' అనే నానుడి మాత్రం మన మాటలలోంచి జారిపోయి ఎన్నేళ్ళయిందో ఎవరికీ తెలియదు. 'లిబ్బి' అనే మాటకు (ధన) రాశి అని అర్థం. "అద్దంలో కనిపించే ధనం, నిజంగానే చేతికి అందినంత ఆనందంగా..." అని ఆ మాటల అర్థం.

"ఎవరు నన్ను ఈ అడవిలోకి తెచ్చిపడేశారో గాని, వారు నిజంగా పుణ్యాత్ములే. నారదులవారు ముందుగానే చెప్పారు. వారిమాట నిజంగా కొంగుకే ముడివేసి ఉన్న బంగారం వంటిది. వారికి నమస్కరించుకుంటున్నాను. వారు ముందు గానే చెప్పినట్లుగా అడవిలో, అత్త అయిన సుభద్రతోపాటుగా, అభిమన్యుని చూసే భాగ్యం నాకు దక్కింది. బ్రహ్మదేవుడు నుదుటన వ్రాసిన రాత ఎప్పటికీ తప్పదనే మాట తిరుగులేనిదే. అద్దంలో కనబడుతూన్న ధనరాశి చేతికే చిక్కినట్లుగా, అభిమన్యుని అందమైన రూపాన్ని నేను ఇప్పుడు కనులారా చూస్తాను. నేను చేసుకున్న పుణ్యం ఎంతైనా పొగడదగినదే సుమా!" అని శశిరేఖ మనసులో సంబరపడుతూ అనుకున్న మాటలు ఈ పద్యం భావం.

ఇక్కడ ఆసక్తికరమైన సంగతి ఏమిటంటే, అప్పప్పకవి అప్పుడు జనసామాన్యం వాడుకలో ఉండిన సామెతను తీసుకుని పద్యంలో పొందుపరిచిన ఈ "అద్దమున తోచు లిబ్బి..."కి దృశ్యరూపం తెలుగు 'మాయాబజారు' సినిమాలో హృద్యంగా చిత్రీకరించబడి కనపడుతుంది. శశిరేఖకు అభిమన్యుడు కానుకగా 'ప్రియదర్శిని' పేటికను పంపుతాడు. పేరుకు తగినట్లుగా, అందులో చూసిన వారికి ఎవరికి ఏది అమితంగా ఇష్టమో ఆ వస్తువునో లేక వ్యక్తినో ఆ పేటికలోని దర్పణం చూపెడుతుంది. అలా, ఊహించిన విధంగా శశిరేఖకు అభిమన్యుడే అందులో కనబడతాడు. బలరామునికి ప్రియమైన శిష్యుడు దుర్యోధనుడు కనపడతాడు. కృష్ణునికి ప్రత్యర్థులలో అతిముఖ్యుడైన శకుని కనపడతాడు. వీటన్నిటి కంటే ముందు బలరాముని భార్యయైన రేవతికి, పై పద్యంలో చెప్పిన 'లిబ్బి' బంగారు

# జనం మేల్కొన్నారు.. జగన్ పారిపో

(మొదటి పేజీ తరువాయి)

జగన్ మళ్లీ సీఎం కాకూడదనేదే తన ప్రధాన ధ్యేయమన్నారు. ప్రజాస్వామ్యంలో ఎంతటి వారినైనా నిలదీసే హక్కుందని.. నిజాయితీపరుడైన మోదీపై కూడా అవిశ్వాస తీర్మానం పెట్టారని గుర్తుచే శారు. జగన్ మాత్రం మనల్ని పట్టి పీడిస్తున్నారని, అందుకే ప్రజలు తిరగబడి ఆయన్ను సాగనంపి మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని కోరారు. ఇంకా ఏమన్నారంటే..

**వలంటీర్లపై ప్రశ్నలకు సమాధానమేదీ?**

వలంటీర్ల వ్యవస్థకు రాష్ట్రంలో బాధ్యత వహిస్తున్నది ఎవరు..? వారికి జీతాలు ఎక్కడి నుంచి ఇస్తున్నారు..? వారు సేకరించిన డేటా ఎక్కడ భద్రపరుస్తున్నారు..? నేను వేసిన ఈ మూడు ప్రశ్నలకు ఇప్పటివరకు ప్రభుత్వం సమాధానం ఇవ్వలేదు. పైగా అందరితో తిట్టిస్తున్నారు. రాష్ట్రంలో 30 వేల మంది మహిళలు అదృశ్యమైపోయారని నేను లెక్కలు చెబితే తప్పుబట్టారు. అదే విషయం పార్లమెంటులో వెల్లడిస్తే సమాధానం లేదు. ఢిల్లీ వెళ్లిన ప్రతిసారి ప్రధాని వద్ద జగన్ మోకరిల్లుతున్నారు. అక్కడికి వెళ్తుంటే.. రైల్వే జోన్ గురించో, స్టీల్‌ప్లాంట్‌పైనో మాట్లాడతారనుకుంటే.. ఆయన చిన్నాన్న హత్య కేసులో నిందితుల గురించి, ఇతర కేసుల గురించి మాట్లాడుకోవడంతోనే సరిపోతోంది. నిజాయితీ లేకపోవడం వల్లే కేంద్రం వద్ద క్రిమినల్స్‌లా మోకరిల్లాల్సి వస్తోంది. అదృష్టం ఆయన్ను అందలం ఎక్కిస్తే బుద్ధి బురదలోకి తోసింది.

**విశాఖ ఎంపీ అక్రమాలకు అంతులేదు**

విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణపై రౌడీషీట్ తెరిపిస్తాం. ఆయన చేస్తున్న అక్రమాలకు అంతు లేకుండా ఉంది. కూర్మన్నపాలెంలో పదెకరాలను డెవలప్‌మెంట్‌కు తీసుకుని అందులో 99 శాతం వాటా తాను తీసుకుని.. 0.96 శాతం భూ యజమానికి ఇచ్చారు. ఇది నిబంధనలకు విరుద్ధం. అలాగే అక్కడ చుట్టుపక్కల భూములు కూడా కలిపేసుకున్నారు. ఎంపీ తప్పు చేశాడు కాబట్టే ఆఫ్టరాల్ ఓ రౌడీషీటర్.. ఆయన భార్య, కుమారుడు, ఆడిటర్‌ను కిడ్నాప్ చేశాడు. పోలీసులకు, ప్రభుత్వానికి తెలియకుండా ఇది జరిగిందంటే నమ్మలేకపోతున్నా. బక్కన్నపాలెంలో ఓ



ఎస్పీ స్థలాన్ని కూడా ఎంపీ ఆక్రమించుకున్నాడు. దానిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా న్యాయం లభించలేదు. సిరిపురం జంక్షన్‌లో క్రిస్టియన్ చర్చి స్థలంలో విశాఖ ఎంపీ ఎంవీవీ నిర్మిస్తున్న 26 అంతస్థుల భవనాన్ని.. మేం అధికారంలోకి రాగానే కూల్చివేస్తాం. ఆ స్థలంపై సుప్రీంకోర్టులో కేసులున్నాయి. ఎంపీ కేవలం నాలుగు అంతస్థులకే పర్మి షన్ తీసుకుని, 26 అంతస్థులకు వ్యాపారం చేస్తున్నారు. దానికి బ్యాంకులు రుణాలు ఇచ్చినా, వ్యక్తులు, సంస్థలు పెట్టుబడులు పెట్టినా నష్టపోతారు.

**గట్టిగా మాట్లాడరేం?**

'విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు' అన్న నినాదంతో ఏర్పడిన ఉక్కు కర్మాగార పరిరక్షణ గురించి ప్రధాని వద్ద ముఖ్యమంత్రి గట్టిగా మాట్లాడలేకపోతున్నారు. అప్పుల కోసం, తనపై ఉన్న కేసులు గురించి, సొంత పినతండ్రిని చంపిన వారిని రక్షించడానికి మాత్రమే ఆయన ఢిల్లీ వెళ్తారు. 32 మంది ఆత్మబలిదానంతో ఏర్పడిన విశాఖ ఉక్కు కర్మాగారం తెలుగు వారికి సెంటిమెంట్‌తో కూడుకున్నది. నాకెంతో ఇష్టమైన ప్రధానితో ఉక్కు కర్మాగారం విషయంలో విభేదించాను. స్టీల్ ప్లాంట్‌పై అందరూ నన్ను మాట్లాడమంటున్నారు. అయితే నా మనిషి విశాఖ నుంచి ఎంపీగా గెలవలేదు. ప్రజల కోసం పనిచేయని రౌడీషీటర్ ఎంవీవీ సత్యనారాయణను ఎంపీగా ఎన్నుకున్నారు. ఉక్కు కర్మాగారాన్ని పరిరక్షించాలని రౌడీ నేరుగా ప్రధానిని కలిసి అడుగగలరా? విశాఖ ఉక్కు కోసం భూములు ఇచ్చిన నిర్వాసితులకు ఇంత వరకు న్యాయం జరుగలేదు. వారిలో కొందరు దేవాలయాల్లో ప్రసాదాలు తిని జీవిస్తున్నారు. ఉక్కు కర్మాగారానికి సొంత గనులు కేటాయించాలి. కార్మిక సంఘాలు, పార్టీలు కలిసి సేలం ఉక్కు కర్మాగారాన్ని కాపాడుకున్నాయి. వారి పోరాటమే మనకు స్ఫూర్తి కావాలి. జనసేనను అధికారంలోకి తీసుకొస్తే ప్ర?ధాని కాళ్లు పట్టుకుని ప్లాంట్‌ను కాపాడుకుంటా.

**అదానీకి ధారాదత్తం చేశారు**

గంగవరం పోర్టు విషయంలో సీఎం జగన్‌కు బాధ్యత ఉంది. ఆయన తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎంగా ఉన్నప్పుడు 2006లో గంగవరం పోర్టు కోసం మత్స్యకారులు బలయ్యారు. ప్రైవేటు వ్యక్తి పోర్టు నిర్మిస్తే దేశ రక్షణకు ఇబ్బంది ఉందని గుర్తించినందునే రాష్ట్ర ప్రభుత్వానికి పది శాతం వాటా ఇచ్చారు. అటువంటి పోర్టును కాపాడాల్సిన సీఎం.. అదానీకి అప్పగించారు. గంగవరం పోర్టు కార్మికులతో వెట్టిచాకిరీ చేయిస్తున్న యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చి జీతాలు పెంచేలా చేయడం లేదు. పోర్టు కార్మికులకు అండగా ఉంటా. అవసరమైతే అక్కడే టెంట్‌లో కూర్చుంటా.

**ఉత్తరాంధ్రలో వేల కోట్ల భూ దోపిడీ**

ఉత్తరాంధ్రలో వేల కోట్ల విలువైన భూములను వైసీపీ నేతలు దోచుకున్నారు. అలాగే రూ.300 కోట్ల విలువైన ఆస్తి కోసం తెలంగాణ సీఎంతో జగన్ లాలూచీ పడ్డారు. అందుకే ఏపీకి సంబంధించి రూ.లక్ష కోట్ల ఆస్తుల గురించి తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడడం లేదు. నేను రాష్ట్ర ప్రజల కోసం నా మకాంను మంగళగిరికి మార్చా. త్వరలో విశాఖలో ఇల్లు కట్టుకుంటా. జగన్ వేషాలు ఇంకా ఆరు నెలలు భరించాలి. ఆ తర్వాత ఆయన పులివెందులో, బెంగళూరు ప్యాలెస్‌కో వెళ్లాల్సి వస్తుంది.

**కౌలు రైతుల సాయం తినేస్తున్నారు**

రాష్ట్రంలో 3 వేల మంది కౌలు రైతులు చనిపోయారు. వారి కుటుంబ సభ్యులకు ఎటువంటి సాయమూ ప్రభుత్వం చేయలేదు. జనసేన నిధులు సమీకరించి వారి కన్నీటిని తుడిచే ప్రయత్నం చేస్తోంది. కేంద్రం వారికి రూ.5 లక్షల సాయం ఇస్తే.. అందులో వాటా కావాలని కొందరు మంత్రులు డిమాండ్ చేస్తున్నారు. ఇంతకంటే దౌర్భాగ్యం లేదు.

## మణిపూర్‌లో త్వరలోనే శాంతి వికసిస్తుంది

న్యూఢిల్లీ, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): మణిపూర్‌లో పరిస్థితులు అదుపులోకి వస్తున్నాయని, త్వరలోనే మళ్లీ శాంతి వికసిస్తుందని మిజోరం గవర్నర్ హరిబాబు అన్నారు. మిజోరం రాజధాని ఐజాల్ నుంచి ఆయన ఆదివారం ఆంధ్రజ్యోతి ఢిల్లీ ప్రతినిధితో మాట్లాడారు. మణిపూర్ అంశంలో కేంద్రం చేతులు ముడుచుకోలేదని పేర్కొన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారని, ఇటీవల కుకీలతో కూడా మాట్లాడారని తెలిపారు. ఏ చర్యలు తీసుకుంటే ఇరు వర్గాలు శాంతిస్తాయన్న విషయంపై అనేక ప్రతిపాదనలు వచ్చాయని హరిబాబు చెప్పారు. స్వతంత్ర పరిపాలనా వ్యవస్థలు ఏర్పాటు చేయడం లాంటి ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయని పేర్కొన్నారు.

## మాటకు కట్టుబడిన వ్యక్తి సీఎం కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలనలో ఉచిత కరెంట్ అంటూనే ఎడాపెడా కోతలు విధించేవారని, గంటగంటకూ ట్రిప్ అయ్యేదని ఎద్దేవా చేశారు. కాలిపోయే మోటర్లు, పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్‌లతో రైతులు నరకం అనుభవించారని గుర్తు చేశారు. నీళ్లకు, కరెంటుకు ఢోకా లేకుండా మూడు పంటలు పండించేలా చేస్తున్న వ్యక్తి సీఎం కేసీఆర్ అని తెలిపారు. దేశమంతటా కరెంటు కోతలుంటే, తెలంగాణలోని ప్రతి పల్లెకూ 24 గంటలు నాణ్యమైన కరెంటు సరఫరా చేస్తున్నామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం నెల రోజుల్లోపు రైతులకు లక్ష రూపాయల రుణం మాఫీ చేస్తామని స్పష్టం చేశారు.

**గొప్ప వైద్యులుగా ఖ్యాతి గడించాలి**

గ్రామీణ ప్రాంతాల్లో గొప్ప వైద్యులుగా ఖ్యాతి సంపాదించుకోవాలని వైద్యపట్టాలు పొందిన వారికి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు సూచించారు. సికింద్రాబాద్ గాంధీ మెడికల్ కాలేజీ మైదానంలో నిర్వహించిన 2017 వైద్య విద్యార్థుల స్నాతకోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో పీజీ సీట్లను 1,183 నుంచి 2,890 సీట్ల వరకు పెంచామన్నారు. వైద్యరంగంలో తెలంగాణ రెండో స్థానంలో ఉందని, విదేశీయులు కూడా వైద్యం కోసం హైద్రాబాద్‌కు వస్తున్నారని ఆయన చెప్పారు. కార్పొరేట్ ఆస్పత్రులకు దీటుగా గాంధీలో వైద్యం అందుతోందని, త్వరలోనే అవయవాల మార్పిడి కేంద్రాన్ని కూడా గాంధీకి తీసుకొస్తామని తెలిపారు. గాంధీ సూపరింటెండెంట్ రాజారావు సేవలు అభినందనీయని ప్రశంసించారు.

## లోక్‌సభ ప్రసంగాల్లో మోదీని దాటేసిన రాహుల్!

న్యూఢిల్లీ, ఆగస్టు 13: పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో కాంగ్రెస్ అగ్రనేత, వయనాడ్ ఎంపీ రాహుల్‌గాంధీ చేసిన ప్రసంగాలను ఎక్కువ మంది వీక్షించారని, ఈ విషయంలో ప్రధాని మోదీని ఆయన వెనక్కి నెట్టారని కాంగ్రెస్ పార్టీ పేర్కొంది. దీనికి సంబంధించి కొన్ని గణాంకాలను కూడా కాంగ్రెస్ పార్టీ ఎక్స్ ఖాతా(ట్విట్టర్)లో వెల్లడించింది. అవిశ్వాస తీర్మానంపై జరిగిన చర్చలో రాహుల్ ప్రసంగాన్ని 3.5 లక్షల మంది వీక్షించగా, మోదీ ప్రసంగాన్ని 2.3 లక్షల మంది మాత్రమే చూశారని తెలిపింది. యూట్యూబ్‌లో రాహుల్ ప్రసంగాన్ని 26 లక్షల మంది వీక్షించగా, ప్రధాని ప్రసంగాన్ని 6.5 లక్షల మంది మాత్రమే వీక్షించారని పేర్కొంది. కాగా, సోషల్ మీడియాలో ఫాలోవర్ల విషయానికి వస్తే ప్రధాని మోదీ చాలా ముందున్నారు. ఆయనకు 9.09 కోట్ల మంది ఫాలోవర్లు ఉండగా, రాహుల్ గాంధీకి కేవలం 2.4 కోట్ల మంది ఫాలోవర్లు ఉన్నారు.

## ఒకే దెబ్బకు రెండు సరిహద్దులపై నిఘా

న్యూఢిల్లీ, ఆగస్టు 13: భారత వైమానిక దళం అమ్ములపొదిలోకి అత్యంత శక్తిమంతమైన నాలుగు హెరాన్ మార్క్–2 డ్రోన్లు చేరాయి. ఉపగ్రహ ఆధారిత సమాచార వ్యవస్థల(శాటిలైట్ కమ్యూనికేషన్)ను కలిగి ఉన్న ఈ డ్రోన్లు ఒక్కసారి గాల్లోకి లేస్తే 36 గంటలపాటు నిరంతరాయంగా తిరుగుతూ.. ఒకేదెబ్బకు పాకిస్థాన్, చైనా సరిహద్దులను చుట్టబెట్టి నిఘా నిర్వహించగలవు. జమ్మూకశ్మీర్‌లోని ఫార్వర్డ్ ఎయిర్‌బేసలో వీటిని మోహరించారు. ఈ హెరాన్ మార్క్2 డ్రోన్లను ఆపరేట్ చేసే దళాన్ని 'వార్డెన్ ఆఫ్ నార్త్'గా వ్యవహరిస్తారు. ఈ డ్రోన్ల ప్రత్యేకతలేంటంటే.. ఈ డ్రోన్లు దాదాపు రోజున్నరపాటు ఎగరగలవు. అంటే, వీటితో సుదీర్ఘ గస్తీ ఆపరేషన్లను నిర్వహించవచ్చు. ఎక్కువ సెక్టార్లను ఒకే మిషన్‌లో కవర్ చేయొచ్చు. హెరాన్ మార్క్–2 డ్రోన్ల గొప్ప సామర్థ్యం.. వాటి స్టాండాఫ్ కేపబిలిటీ. అంటే.. సరిహద్దులను దాటకుండా ఇవతల ఉంటూనే పదుల కిలోమీటర్ల దూరంలోని సమాచారాన్ని సేకరించగలవు. వీటిలో ఉండే పెద్ద, అత్యాధునిక సెన్సర్లతో ఇది సాధ్యమవుతుంది. ఇవి గాలిలో 35 వేల అడుగుల ఎత్తుకు చేరుకోగలవు. వీటి వేగం 150 నాట్లు. అంటే.. గంటకు దాదాపుగా 278 కిలోమీటర్లు. ఈ వేగంతో ఇవి 36 గంటలు ప్రయాణిస్తే.. ఇటు చైనా సరిహద్దులను, అటు పాకిస్థాన్ సరిహద్దులనూ 'ఒక చూపు' చూసి రాగలవన్నమాట. వీటికి ఎక్కువ సేపు ప్రయాణించగల సామర్థ్యం, శాటిలైట్ కమ్యూనికేషన్స్ ఉండడంతో.. మన సేనలు ఉన్నచోటు నుంచే వీటిని ఆపరేట్ చేస్తూ దేశం మొత్తమ్మీదా ఎక్కడైనా నిఘా పెట్టొచ్చు. లక్ష్యాలపై 24/7 నిఘా వేయగల సత్తా వీటి సొంతం. మైనస్ ఉష్ణోగ్రతలు సహా ఎలాంటి వాతావరణంలోనైనా ఈ డ్రోన్లలోని వ్యవస్థలు సమర్థంగా పనిచేస్తాయి. ఈ డ్రోన్లు శత్రు లక్ష్యాలను లేజర్ల ద్వారా సుదూరం నుంచే గుర్తిస్తాయి. తద్వారా యుద్ధవిమానాలు దీర్ఘశ్రేణి క్షిపణులతో ఆయా లక్ష్యాలను ధ్వంసం చేయడానికి వీలు కలుగుతుంది. వీటికి ఎయిర్–టు–గ్రౌండ్ క్షిపణులను, ఎయిర్–టు–గ్రౌండ్ యాంటీ ట్యాంక్ ఆయుధాలను, బాంబులను కూడా జోడించవచ్చని.. రక్షణ రంగ అధికారులు వెల్లడించారు. వాయుసేన వద్ద ప్రస్తుతం ఉన్న పాత తరం హెరాన్ డ్రోన్లతో పోలిస్తే వీటితో బహుళ ప్రయోజనాలు ఉన్నాయని స్క్వాడ్రన్ లీడర్ అర్పిత్ టాండన్ తెలిపారు. ..కాగా సాయుధ దళాల అవసరాలకు అనుగుణంగా భారత వైమానిక దళం ప్రస్తుతం 'ప్రాజెక్ట్ చీతా'పై పనిచేస్తోంది. అందులో భాగంగా 70 హెరాన్ డ్రోన్లను శాటిలైట్ కమ్యూనికేషన్ లింక్స్‌తో, ఆయుధాలతో నవీకరిస్తోంది.

# కాంగ్రెస్‌లోకి చంద్రశేఖర్

(మొదటి పేజీ తరువాయి)

లేవని అన్నారు. చంద్రశేఖర్ తెలంగాణ రాష్ట్ర సాధనలో తన వంతు కర్తవ్యాన్ని నిర్వహించారని తెలిపారు. ఆ తరువాత బీజేపీ మాటలు నమ్మి ఆ పార్టీలో చేరారని, కానీ.. వాస్తవాన్ని గుర్తించి ఆ పార్టీకి రాజీనామా చేశారని చెప్పారు. కేసీఆర్ వ్యతిరేక రాజకీయ పునరేకీకరణలో భాగంగా చంద్రశేఖర్‌ను తాము పార్టీలోకి ఆహ్వానించగా, ఆయన సూత్రప్రాయంగా అంగీకరించారని వెల్లడించారు.

**రాష్ట్ర ప్రభుత్వాన్ని కట్టడి చేయని కేంద్రం..**


రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కలెక్షన్ల ప్రభుత్వాన్ని కట్టడి చేయడంలో కేంద్ర ప్రభుత్వం పట్టనట్లు వ్యవహరించిందని మాజీ మంత్రి ఎ.చంద్రశేఖర్ ఆరోపించారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా బండి సంజయ్‌ని మార్చడాన్ని తాను తీవ్రంగా వ్యతిరేకించానని తెలిపారు. ఈ పరిణామాలతో తీవ్ర మనస్తాపం చెంది ఆ పార్టీకి రాజీనామా చేశానని చెప్పారు. మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ.. చంద్రశేఖర్‌ను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించాలన్న టీపీసీసీ అధ్యక్షుడి నిర్ణయాన్ని తాను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. పార్టీ విజయానికి తామిద్దరం కలిసి పనిచేస్తామని, ఏ విషయంపై అయినా ఇద్దరం చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. కాగా, వికారాబాద్ నియోజకవర్గంలో నిన్నటిదాకా రాజకీయ ప్రత్యర్థులుగా కొనసాగిన మాజీమంత్రులు చంద్రశేఖర్, ప్రసాద్‌కుమార్‌ల చేతులను మీడియా సమక్షంలో రేవంత్‌రెడ్డి కలిపారు. ఇదిలా ఉండగా.. కొల్లాపూర్, మహేశ్వరం నియోజకవర్గాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ నేతలు ఆదివారం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వంపై తిరగబడి తరిమికొడదామని, ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకుందామని అన్నారు. రైతులు బ్యాంకులకు ఒక్క రూపాయి రుణం కూడా కట్టొద్దని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రూ.2 లక్షల రుణమాఫీ చేస్తుందని ప్రకటించారు. దీంతోపాటు ఏడాదిలోగా 2లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని, రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తామని చెప్పారు. ప్రతి పేదవాడికి ఇల్లు కట్టుకునేందుకు రూ.5 లక్షలు ఇస్తామని, ఆరోగ్యశ్రీ ద్వారా రూ.5 లక్షల వరకు వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారు. వెంకటరమణ ట్రావెల్స్ అధినేత, సినీ నిర్మాత మేడికొండ వెంకటమురళీకృష్ణ ఆదివారం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. రానున్న ఎన్నికల్లో కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి టికెట్‌ను తనకు కేటాయించాలని కోరారు. సెటిలర్లు ఎక్కువగా ఉన్న కూకట్‌పల్లి నియోజకవర్గంలో తన గెలుపు సునాయాసమన్నారు. తన అభ్యర్థిత్వాన్ని పరిశీలిస్తామని రేవంత్ తనకు హామీ ఇచ్చినట్లు ఆదివారం వెంకటమురళీ కృష్ణ తెలిపారు.




**వికారాబాద్ ,సమ సమాజం:** వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం మీదని మాజీ మంత్రివర్యులు గడ్డం ప్రసాద్ కుమార్ గారు అన్నారు. ఆదివారం నాడుమర్పల్లి మండలం కోటిమరపల్లి గ్రామంలో జరిగిన హత్ సే హత్ జోడో కార్యక్రమంలో ఆయన ఇంటింటికి తిరిగి ప్రజలను పలకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ కేంద్రంలోని బిజెపి పార్టీలు ప్రజల నడ్డి విరిచాయని విమర్శించారు. తొమ్మిదిన్నరేళ్ళ టిఆర్ఎస్ పార్టీలో ఏ ఒక్క వాగ్దానం నెరవేర్చలేదని అన్నారు. దళితులకు మూడెకరాల భూమి ఇంటికో ఉద్యోగం నిరుద్యోగ భృతి డబుల్ బెడ్ రూమ్ గృహాలు ఇస్తామని చేసిన వాగ్దానాల్లో ఏ ఒక్కటి నెరవేర్చక ఎన్నికలు వస్తున్నాయని చెప్పి కొత్తగా గృహలక్ష్మి పేరుతో సొంత జాగా ఉండి ఇల్లు కట్టుకుంటామని అనుకునేవారికి మూడు లక్షల రూపాయలు ఇస్తామని కొత్త మోసానికి ఊపిరి లోతు ఉన్నారని దుయ్యబట్టారు. తొమ్మిదిన్నరేళ్ళలో ఏంటి సంక్షేమ పథకాలు ఈ మూడు నెలల్లో చేస్తామంటే ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని ఆయన అన్నారు. రాబోయేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల రూపాయలు పంట రుణాలను ఏకకాలంలో మాఫీ చేయడంతో పాటు రైతుబంధు పథకాన్ని కొనసాగిస్తూ ఎకరాకి సంవత్సరానికి 15000 రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. తో పాటు రూపాయలు 500 కే గ్యాస్ కనెక్షన్ వృద్ధులు వితంతువులకు 4000 రూపాయలు నెలకు పింఛన్, ప్రభుత్వం ఇచ్చిన అసైన్మెంట్ భూములకు పూర్తిగా అమ్మకము కొనుగోలు చేసే విధంగా హక్కులు కల్పిస్తామని అన్నారు. 18 సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల లోపు చదువుకునే యువతులకు ఎలక్ట్రిక్ స్కూటర్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇప్పటికే రెండుసార్లు మోసపోయి టిఆర్ఎస్ను గెలిపించామని మూడోసారి గెలిపిస్తే మాత్రం మనను భావితరాలు క్షమించవని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు యు రవీందర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎం కృష్ణారెడ్డి కార్యనిర్వాహ అధ్యక్షులు టి సురేష్ ఎం లక్ష్మారెడ్డి డి మధుకర్ రెడ్డి జిల్లా నాయకులు శంకరయ్య గౌడ్ సంజీవరెడ్డి ప్రభాకర్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి నిఖిల్ రెడ్డి ఎల్ డి ఎం వికారాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి శ్యామల రఘుపతి రెడ్డి గ్రామ కమిటీ అధ్యక్షుడు ఏ నరసింహారెడ్డి నాయకులు గూడెం రాములు యు నాగేష్ గంగారపు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీకి A. చంద్రశేఖర్ రాజీనామా





**వికారాబాద్,సమ సమాజం:** BJP సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్టు బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డికి లేక రాసిన మాజీ మంత్రి %ూ% చంద్రశేఖర్. కేంద్ర ప్రభుత్వం ,తెలంగాణ ప్రభుత్వ అన్యాయాలను నిలువరించలేకపోతుంది అంటూ లేఖలో పేర్కొన్న చంద్రశేఖర్. 18 న ఢిల్లీలో కాంగ్రెస్ పెద్దల సమక్షంలో పార్టీలో చేరిక ఇప్పటికే కాంగ్రెస్ పెద్దలతో మంతనాలు.



**సమ సమాజం:** వికారాబాద్ జిల్లాలోని మర్పల్లి మండల్ గ్రామంలో స్వర్గీయ ప్రజా గాయకుడు గద్దర్ అన్న గారికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు ఇట్టి కార్యక్రమాల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ జిల్లా చంద్ర సెక్రటరీ మండల్ అధ్యక్షుడు యు రవీందర్ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మర్రి లక్ష్మారెడ్డి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎస్ సంజీవరెడ్డి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గోపాల్ రామ బూతు ఎన్రోల్ ఏం సంగమేశ్వర్ ఎం ఆనందం ఎన్ లక్ష్మణ్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గద్దర్ అన్న గారికి సంతాపం తెలిపారు.

## పేద ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యం బిర్ల ఐలయ్య



**ఆలేరు ,సమ సమాజం:** యాదగిరిగుట్ట మండలం చిన్న కందుకూరు గ్రామంలో వాటర్ క్యాన్లు పంపిణీ చేసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బిర్ల ఐలయ్య ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షుడు యూత్ నాయకులు అన్ని విభాగాల అధ్యక్షులు ప్రజలు పాల్గొన్నారు

# కాలని సంక్షేమ సంఘా సభ్యులతో ఆత్మీయ సమావేశాలు

### ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి.





**ఎల్బీనగర్ ,సమ సమాజం:** మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీ సంక్షేమ సంఘ సభ్యుల ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా కాలనీవాసులు సుధీర్ రెడ్డి ని సన్మానించారు.పలువురు కాలనీవాసులు మాట్లాడుతూ సుధీర్ రెడ్డి ఇప్పటికే ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు.ఇంక కొన్ని చిన్న,చిన్న సమస్యలు ఉండడం జరిగింది అని తెలిపారు.వాటిని కూడా పరిష్కారం చేయాలని కోరారు.దానిలో భాగంగా కొన్ని కాలనీల యందు సీ.సీ.కెమేరాలు ఎర్పాటు చేయాలని కోరారు.అలాగే కొన్ని కాలనీల యందు అంతర్గత రోడ్లు నిర్మాణం చేపట్టాలని కోరారు.అలాగే కొన్ని కాలనీల యందు డ్రైన్స్ వ్యవస్థ చిన్నగా ఉండడం జరిగింది.వాటి స్థానంలో పెద్ద లైన్స్ వేయాలని కోరారు.అలాగే కొన్ని కాలనీల యందు కరెంటు స్తంభాలు,నూతన ట్రాన్స్ఫార్మర్స్ మంజూరు చేయాలని కోరారు.అలాగే నూతన పార్కులు నిర్మించాలని కోరారు.మరియు సీనియర్ సిటీజన్ల కోసం భవనాలు నిర్మించాలని కోరారు.అలాగే సర్వీస్ రోడ్లు వెడల్పు చేయాలని కోరారు.మరియు మన్సూరాబాద్ నుంచి సుష్మ రోడ్డు వెడల్పు చేయాలని కోరారు.అలాగే కొన్ని కాలనీల యందు జీ.హెచ్.ఎం.సీ.సిబ్బంది రోడ్లు ఊడ్చుడం లేదని తెలిపారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్.బి.నగర్ నియోజకవర్గన్నీ ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు.ఇంకొంత అభివృద్ధి చేయాల్సి ఉందని గుర్తు చేశారు.దాదాపు అన్ని కాలనీల రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.అలాగే లోవోల్టేజ్ సమస్యలు ఎక్కడెక్కడ ఉన్నాయో గుర్తించి నూతన ట్రాన్స్ఫార్మర్స్ ఎర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు.కరెంటు పోల్స్ ఎక్కడెక్కడ అవసరమో గుర్తించి నూతన పోల్స్ ఎర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.అలాగే దెబ్బతిన్న బి.టీ.మరియు సీ.సీ.రోడ్ల స్థానంలో నూతన రోడ్లు నిర్మించడం జరుగుతుంది అని తెలిపారు.గతంలో సీ.సీ.కెమెరాల కోసం మా యొక్క కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చిన వారి అందరికి తప్పకుండా సీ.సీ.కెమెరాలు ఎర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.అలాగే మంచినీటి సమస్య ఎక్కడ ఉందో గుర్తించి తగు పరిష్కారం చేస్తామని తెలిపారు.అలాగే నూతన డ్రైన్స్ నిర్మాణ పనులు కూడా చేపట్టడం జరిగింది అని తెలిపారు.ప్రణాళికబద్ధంగా అన్ని కాలనీ వాసులకు డ్రైన్స్ సమస్యలు పరిష్కారం చేస్తామని తెలిపారు.అలాగే స్ట్రీట్ లైట్స్ లేని కాలనీలు గుర్తించి కొన్ని రోజుల్లో లైట్స్ వెయిస్తామని హామీ ఇచ్చారు.అలాగే ఓపెన్ స్థలం ఉన్న కాలనీల యందు కమ్యూనిటి హాల్స్ నిర్మాణం చేపట్టడం జరుగుతుంది అని తెలిపారు.అలాగే ఓపెన్ జిమ్స్ కూడా ఎర్పాటు చేస్తామని తెలిపారు.వర్షపునీరు చేరడం వల్ల కొన్ని కాలనీలు మునగడం జరుగుతున్న విషయం మా దృష్టికి తీసుకువచ్చారు.దానిలో భాగంగా అట్టి సమస్య పరిష్కారం కోసం బాక్స్ డ్రైన్స్ పనులు చేపట్టడం జరిగింది అని తెలిపారు.అలాగే వృధాగా ఉన్న పార్కులను అభివృద్ధి చేసి,అందులో బోరు వేయిస్తామని హామీ ఇచ్చారు.ఎక్కడెక్కడ రోడ్లు ఊడ్చుడం లేదో తెలుసుకొని

### రోడ్లు ఉడ్చే విధంగా

జీ.హెచ్.ఎం.సీ.అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు.అలాగే మన్సూరాబాద్ పెద్ద చెరువును ఇటీవల గ్రీన్ లీవ్స్ సంస్థ దత్తత తీసుకోవడం జరిగింది అని తెలిపారు.రాబోయే రోజుల్లో అట్టి పెద్ద చెరువును అత్యంత సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుంది అని తెలిపారు.మన్సూరాబాద్ నుంచి సుష్మా వరకు అతి త్వరలోనే రోడ్డు వెడల్పు పనులు చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే మన్సూరాబాద్ డివిజన్ పరిధిలో కొన్ని కాలనీల యందు రిజిస్ట్రేషన్ సమస్యలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వారికి 118 జీ.ఓ.తెచ్చి వారికి ఉపశమనం కలిగించడం జరిగింది అని గుర్తు చేశారు.అలాగే డంపింగ్ యార్డు స్థలంలో రాబోయే రోజుల్లో అద్భుతమైన పులావణం ఎర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.ఎల్.బి.నగర్ కూడలిని ఫ్రీ సిగ్నల్ వ్యవస్థగా చేయడం జరిగిందని తెలిపారు.వందల కోట్ల రూపాయలు నిధులు తెచ్చి ఇట్టి నియోజకవర్గన్నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరిగిందని గుర్తు చేశారు.నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు.ఇట్టి నియోజకవర్గన్నీ అన్ని రంగాల్లో ఒక రోల్ మోడల్ గా తీర్చిదిద్దే ప్రయత్నం చేయడం జరుగుతుందని అన్నారు.దానిలో బాగంగా మీ యొక్క సహాయ సహకారాలు ఎంతో అవసరమని తెలిపారు.అలాగే ఎల్.బి.నగర్ నుంచి హయత్ నగర్ వరకు మెట్రో నిర్మాణం కూడా చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ గారు హామీ ఇచ్చినట్టు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో మన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి,కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం మాజీ ఛైర్మన్ ఈశ్వరమ్మ యాదవ్, మాజీ డివిజన్ అధ్యక్షులు టంగుటూరి నాగరాజు, జగదీష్ యాదవ్, యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి,ముద్ద కళ్యాణ్, రుద్ర యాదగిరి నేత, రమేష్, రాంకోటి, జగదీష్ గౌడ్, వెంకన్న, నగేష్ యాదవ్, పారంద నర్సింహా,శ్రీధర్ మరియు వివిధ కాలనీ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు,పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ అహల్యమ్మ అంత్యక్రియలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి







**ఆలేరు ,సమ సమాజం:** ఆలేరు మండలం కొల్లూరు నివాసి జనగాం రఘుపతి రెడ్డి వారి తల్లి అహల్యమ్మ నిన్న సాయంత్రం నాగోల్ లో మమతా నగర్ కాలనీలో వారి నివాసం నిన్న సాయంత్రం శనివారం రోజున 7 గంటలకు మరణించినారు ఏఐసీసీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. రాష్ట్ర మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి వారి మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసినారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పిసిసి కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి మరిగాడి అశోక్ గౌడ్ కుకట్పల్లి హౌసింగ్ బోర్డ్ టిఆర్ఎస్ నాయకులు జనగాం సురేష్ రెడ్డి కొంతం సిద్ధార్థ కొల్లూరు గ్రామం మాజీ సర్పంచ్ గ్యాదపాక దానయ్య గాజుల మల్లేష్ యాదవ్ జనగాం దామందర్ రెడ్డి జనగాం శ్రీపాల్ రెడ్డి జనగాం రామకృష్ణారెడ్డి జనగాం జయపాల్ రెడ్డి విట్టల్ రెడ్డి అంజిరెడ్డి జనగాం శ్రావణ్ కుమార్ రెడ్డి జనగాం సుధీర్ రెడ్డి కొల్లూరు గ్రామ సర్పంచ్ కోటగిరి జయమ్మ మాజీ ఎంపీటీసీ కోటగిరి ఆంజనేయులు కోటగిరి వెంకటేష్ గంగరాజు రామకృష్ణ కొంతం రాజు దారా సురేష్ పాల సంఘం చైర్మన్ జనగాం శేఖర్ రెడ్డి జనగాం వెంకట్ రెడ్డి కొల్లూరు గ్రామం నుంచి వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు

# కవి రచయిత సుద్దాల అశోక్ తేజ చేతుల మీదుగా బిర్ల ఫౌండేషన్ వాటర్ క్యాన్ లో పంపిణీ



**ఆలేరు ,సమ సమాజం:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం అనంతరం సుద్దాల గ్రామాల్లో బిర్ల ఫౌండేషన్ సౌజన్యంతో వాటర్ క్యాన్లను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బిర్ల ఐలయ్య సుద్దాల గ్రామంలో ప్రముఖ కవి రచయిత గాయకుడు సుద్దాల అశోక్ తేజ గారి చేతుల మీదిగా క్యాన్లు పంపిణీ చేశారు సుద్దాల గ్రామంలో మీ అమ్మగాని రాములు గౌడ్ తాడిచెట్టు పై నుండి ప్రమాదవశాత్తు కింద పడడంతో అతడిని పరామర్శించిన ఆర్థిక సాయం చేశారు ఈ సందర్భంగా బిర్ల. ఐలయ్య మాట్లాడుతూ గుండాల మండలం సుద్దాల గ్రామానికి ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు నియోజకవర్గంలో రేపు జరగబోయే ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని అన్నారు భావి ప్రధాని రాహుల్ గాంధీ రైతుల కోసం రైతు డిక్కీలరేషన్ చేయడం జరిగిందని దీని ద్వారా రాబోయే రోజుల్లో రైతులకు పెద్దపీట వేయనున్నట్లు తెలిపారు అదేవిధంగా హైదరాబాదులో ప్రియాంక గాంధీ యువతకులరేషన్ చేయడం జరిగిందని ఈ యువ డిక్లరేషన్ వల్ల యువకులకు పెద్దపీట వేయనున్నట్లు తెలిపారు ప్రజలందరి ఆశీర్వాదం వల్ల కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 500 రూపాయలకే గ్యాస్ ఇందిరమ్మ ఇల్లు ఇలాంటి అనేక రకాల సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ ఇస్తుందని తెలిపారు రాబోయే పార్లమెంటు అసెంబ్లీ ఎన్నికల్లో ఎగరవేయడం ఆలేరు నియోజకవర్గం జెండా ఖాయమని ఆయన అన్నారు అదేవిధంగా ప్రతి గ్రామానికి మంచినీటిని అందచేయాలని పలు గ్రామాలకు వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేయడం బిర్లా ఫౌండేషన్ సౌజన్యంతో జరిగిందని దీంతోపాటు నియోజకవర్గంలో జిల్లా ఫౌండేషన్ సౌజన్యంతో సుమారు నాలుగు అంబులెన్స్లు ఆలేరు నియోజకవర్గం లో ప్రజలకు సేవలు అందిస్తున్నామన్నారు పేర్కొన్నారు కావున ఆలేరు నియోజకవర్గంలో ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడానికి మీ అందరి ఆశీర్వాదం ఇవ్వాలని కోరారు అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల అధ్యక్షులు ఏలూరి రామ్ రెడ్డి గుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం యాదగిరిగుట్ట మండలం పార్టీ కానుగు బాలరాజు గౌడ్ సర్పంచ్ వంగపెల్లి. నాయకుడు భరత్ గౌడ్ ఎంపీటీసీ కామెడీ రవి కుమార్ గుండాల మాజీ జెడ్పిటిసి ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ వైస్ చైర్మన్ గడ్డమీది పందరి గౌడ్ సుద్దాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బడక వెంకన్న ఉపాధ్యక్షులు నాయనీ



# బిజెపి పార్టీ బూతు స్థాయి సమావేశాలు ఆత్మకూరు యం





**ఆలేరు ,సమ సమాజం:** ఆలేరు నియోజకవర్గంలో ఆత్మకూరు ఎం మండలం రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కార్యకర్తలను సన్నద్ధం చేసేందుకు యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండలం గ్రామాల్లో కప్ రాయి పల్లి పల్లెర్ మోదుబావి గూడెం టి రేపాక ఉప్పలపాడు గ్రామాల్లో బిజెపి పార్టీని బలోపేతం కోసం ముఖ్య నాయకులు కార్యకర్తలు తో నిర్వహించిన సమావేశం ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుధా గాని హరి శంకర్ గౌడ్ ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ శ్రీ వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆత్మకూరు ఎం మండల బిజెపి అధ్యక్షులు తడిసిన మల్లారెడ్డి బిజెపి సీనియర్ నాయకులు బొట్టు అబ్బయ్య బొట్టు కిష్టయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు కోలోజి శోభన్ బాబు ఆత్మకూర్ యం మండల ప్రధాన కార్యదర్శి నాది బిక్షపతి గౌడ్ కల్లెం రవీందర్ గౌడ్ జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి శ్రీమతి గుర్రం చైతన్య మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు సోలిపురం నరసింహ రెడ్డి మండల ఉపాధ్యక్షులు పిక పరశురాములు బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు లోడే మణికాంత్ గౌడ్ భూత అధ్యక్షులు గాదగాని కృష్ణమూర్తి గౌడ్ వీరస్వామి కడకంచి కిరణ్ గొడుగు వెంకటేష్ ఏదుల మల్లారెడ్డి బద్రి గౌడ్ నాయకులు కొంగిరి రాజు గంధమల్ల శ్రీనివాస్ గౌడ్ బిక్షమాచారి తదితరులు పాల్గొన్నారు

# క్రాంతి హిల్స్ కమ్యూనిటీ హాల్లో ఆత్మీయ సమావేశం

**ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి.**

**ఎల్బీనగర్ ,సమ సమాజం:** వనస్థలిపురం డివిజన్ పరిధిలోని క్రాంతి హిల్స్ కమ్యూనిటీ హాల్ నందు వివిధ కాలనీ సంక్షేమ సంఘ సభ్యుల ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎల్బీనగర్ శాసనసభ్యులు.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా కాలనీవాసులు సుధీర్ రెడ్డి ని సన్మానించారు.పలువురు కాలనీవాసులు మాట్లాడుతూ సుధీర్ రెడ్డి ఇప్పటికే ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు.ఇంక కొన్ని చిన్న,చిన్న సమస్యలు ఉండడం జరిగింది అని తెలిపారు.వాటిని కూడా పరిష్కారం చేయాలని కోరారు.దానిలో భాగంగా గతంలో వేసిన డ్రైన్స్ ప్రస్తుతం సరిపోవడం లేదని తెలిపారు.కావున నూతన డ్రైన్స్ నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు.అలాగే ఓపెన్ ఆడిటోరియం నందు కమ్యూనిటీ హాల్ నిర్మించాలని కోరారు.అలాగే పార్క్ ల నందు యోగ చేసుకోవడానికి మహిళలకు మరియు పురుషులకు వేరు,వేరుగా సౌకర్యాలు కల్పించాలని కోరారు.కొన్ని కాలనీల యందు సీ.సీ.కెమేరాలు ఏర్పాటు చేయాలని కోరారు.అలాగే కొన్ని కాలనీల యందు అంతర్గత రోడ్లు నిర్మాణం చేపట్టాలని కోరారు.అలాగే కొన్ని కాలనీల యందు డ్రైన్స్ వ్యవస్థ చిన్నగా ఉండడం జరిగింది.వాటి స్థానంలో పెద్ద లైన్స్ వేయాలని కోరారు.అలాగే కొన్ని కాలనీల యందు కరెంటు స్తంభాలు,నూతన ట్రాన్స్ఫార్మర్స్ మంజూరు చేయాలని కోరారు.అలాగే ప్రభుత్వ ఖాళీ స్థలలలో నూతన పార్కులు నిర్మించాలని కోరారు.మరియు సీనియర్ సిటీజన్ల కోసం భవనాలు నిర్మించాలని కోరారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్.బి.నగర్ నియోజకవర్గన్నీ ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు.ఇంకొంత అభివృద్ధి చేయాల్సి ఉందని గుర్తు చేశారు.దాదాపు అన్ని కాలనీల రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.గతంలో వేసిన డ్రైన్స్ చిన్నగా అయి డ్రైన్స్ పొంగడం జరుగుతున్న నేపథ్యంలో అట్టి డ్రైన్స్ స్థానంలో నూతన డ్రైన్స్ పనులు నిర్మిస్తామని తెలిపారు.అలాగే యోగ చేసుకోవడానికి మహిళలకు,పురుషులకు వేరు వేరుగా నిర్మాణాలు చేపడుతాము అని తెలిపారు.అలాగే లోవోల్టేజ్ సమస్యలు ఎక్కడెక్కడ ఉన్నాయో గుర్తించి నూతన ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు.కరెంటు పోల్స్ ఎక్కడెక్కడ అవసరమో గుర్తించి నూతన పోల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.అలాగే దెబ్బతిన్న బి.టీ.మరియు సీ.సీ.రోడ్ల స్థానంలో నూతన రోడ్లు నిర్మించడం జరుగుతుంది అని తెలిపారు.గతంలో సీ.సీ.కెమెరాల కోసం మా యొక్క కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చిన వారి అందరికి తప్పకుండా సీ.సీ.కెమెరాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.అలాగే మంచినీటి సమస్య ఎక్కడ ఉందో గుర్తించి తగు పరిష్కారం చేస్తామని తెలిపారు.అలాగే నూతన డ్రైన్స్ నిర్మాణ పనులు కూడా చేపట్టడం జరిగింది అని తెలిపారు.ప్రణాళికబద్ధంగా అన్ని కాలనీ వాసులకు డ్రైన్స్ సమస్యలు పరిష్కారం చేస్తామని తెలిపారు.అలాగే స్ట్రీట్ లైట్స్ లేని కాలనీలు గుర్తించి కొన్ని రోజుల్లో లైట్స్ వెయిస్తామని హామీ ఇచ్చారు.అలాగే ఓపెన్ స్థలం ఉన్న కాలనీల యందు కమ్యూనిటి హాల్స్ నిర్మాణం చేపట్టడం జరుగుతుంది అని తెలిపారు.అలాగే ఓపెన్ జిమ్స్ కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు.వర్షపునీరు చేరడం వల్ల కొన్ని కాలనీలు మునగడం జరుగుతున్న విషయం మా దృష్టికి తీసుకువచ్చారు.దానిలో భాగంగా అట్టి సమస్య పరిష్కారం కోసం బాక్స్ డ్రైన్స్ పనులు చేపట్టడం జరిగింది అని తెలిపారు.అలాగే వృధాగా ఉన్న పార్కులను అభివృద్ధి చేసి,అందులో బోరు వేయిస్తామని హామీ ఇచ్చారు.ఎల్.బి.నగర్ కూడలిని ఫ్రీ సిగ్నల్ వ్యవస్థగా చేయడం జరిగిందని తెలిపారు.వందల కోట్ల రూపాయలు నిధులు తెచ్చి ఇట్టి నియోజకవర్గన్నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరిగిందని గుర్తు చేశారు.నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు.ఇట్టి నియోజకవర్గన్నీ అన్ని రంగాల్లో ఒక రోల్ మోడల్ గా తీర్చిదిద్దే ప్రయత్నం చేయడం జరుగుతుందని అన్నారు.దానిలో బాగంగా మీ యొక్క సహాయ సహకారాలు ఎంతో అవసరమని తెలిపారు.అలాగే ఎల్.బి.నగర్ నుంచి హయత్ నగర్ వరకు మెట్రో నిర్మాణం కూడా చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ గారు హామీ ఇచ్చినట్టు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు చింతల రవికుమార్,ఉద్యమకారులు కుంట్లూరు వెంకటేష్ గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ లగ్గోని శ్రీధర్ గౌడ్,ఖైసర్,మధు గౌడ్,జైపాల్ రెడ్డి,ఆనంద్ రాజ్,పీ.వీ.రావు,నవీద్,సంతోష్ మరియు వివిధ కాలనీ అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు,పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి

**42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్**

**వరంగల్ ,సమ సమాజం:** ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండడానికి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని 42 వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ అన్నారు. గ్రేటర్ వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి ఆదేశానుసారం 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున రంగశాయిపేటలోని వడ్లవాడలో 10 గంటలకు 10 నిమిషముల కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ సందర్భంగా గుండు చందన పూర్ణచందర్ మాట్లాడుతూ ప్రతి ఇంటిలో ఉన్న నీళ్ల డ్రమ్ములలో నీళ్లు నిలువ ఉంచుకోకూడదని, నీళ్లు నిలువ ఉండడం వలన దోమలు బాగా వ్యాప్తి చెందే అవకాశం ఏర్పడుతుందని, తద్వారా మలేరియా జ్వరాల లాంటి వ్యాధులు ప్రబలుతాయని అన్నారు. జి డబ్ల్యు ఎం సి మలేరియా విభాగం వారిచే బావులలో టెమోపాస్ మందును వేయించడంతోపాటు, డ్రైనేజీలలో ఏసిఎఫ్ మందును పిచికారి చేయిస్తున్నామని, అంతేకాకుండా సాయంత్రం వేళల్లో డివిజన్లోని అన్ని ప్రాంతాలలో దోమల మందును ఫాగింగ్ చేయిస్తున్నామని అన్నారు. ప్రజలంతా కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ దోమల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మలేరియా విభాగం హెల్త్ అసిస్టెంట్ శివకుమార్, ఇన్చార్జి మధుకర్, సిబ్బంది బాబు, ప్రదీప్, చంద్రమౌళి గార్లతోపాటు స్థానిక పెద్దలు ముత్తినేని రామమూర్తి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# సియాసత్ ఎడిటర్ జహీరుద్దీన్ అలీ ఖాన్ కు సంతాపం వ్యక్తం

**సిపిఎం.మధు.**

**హైదరాబాద్ ,సమ సమాజం:** పి.మధు CPI(M) సెంట్రల్ కమిటీ పైలట్ బ్యూరో సభ్యుడు మరియు ( EX-MP) CPI(M) సియాసత్ ఎడిటర్ జాహిద్ అలీ ఖాన్ను నివాసాన్ని సందర్శించి నివాళులర్పించారు: సియాసత్ మేనేజింగ్ ఎడిటర్ %వీతీ%.జహీరుద్దీన్ అలీ ఖాన్ ఆకస్మిక మరణం పట్ల ఆయన తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి. జహీరుద్దీన్ అలీ ఖాన్ గుండెపోటు కారణంగా హఠాత్తుగా మరణించారు. సామాజిక, సేవా సంస్థలకు ఇది చాలా బాధాకరమైన వార్త. సామాజిక సేవలకు ఆయన చేసిన కృషికి భారతదేశం అంతటా విస్తృతంగా గుర్తింపు పొందారు. అతను మైనారిటీల ఆర్థిక మరియు విద్యాపరమైన అభివృద్ధిని ప్రోత్సహించే లక్ష్యంతో అనేక సర్వేలను నిర్వహించాడు మరియు కాలిగ్రఫీని ప్రోత్సహించడానికి వివిధ జాతీయ మరియు అంతర్జాతీయ ప్రదర్శనలను నిర్వహించాడు. అల్లర్లు మరియు ప్రకృతి వైపరీత్యాల బాధితులకు సహాయం చేయడానికి అతను క్రియాశీలక చర్యలు తీసుకున్నాడు. పి.మధు ఈరోజు సాయంత్రం జనాబ్ జాహిద్ అలీఖాన్ నివాసాన్ని సందర్శించారు. ఈ సంతాప సభలో కేంద్ర కమిటీ సభ్యులు. పి.మధు, సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు అలీ అబ్బాస్, సీపీఎం నాయకులు నారాయణ, అర్షద్ అహ్మద్, అబిద్. తదితరులు హాజరై జనాబ్ జాహిద్ అలీఖాన్కు నివాళులర్పించారు.

# ధర్మ సమాజ్ పార్టీ ఆవిర్భావ సభ కరపత్రం ఆవిష్కరణ

**-డిఎస్పీ మండల పార్టీ అధ్యక్షుడు ఇరిగి సుధాకర్ మహారాజ్**



**నాంపల్లి,సమ సమాజం:** జిల్లా కేంద్రంలో ఈ నెల 16న ధర్మ సమాజ పార్టీ ఆవిర్భావ సభా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందనీ నాంపల్లి మండల డీఎస్పి అద్యక్షులు ఇరిగి సుధాకర్ మహారాజ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఎస్పీ అధినేత డాక్టర్ విశారదన్ మహారాజ్ హాజరువుతున్నారనీ అన్నారు. అనంతరం మండల కేంద్రంలోనీ అంబేద్కర్ చౌరస్తాలో డిఎస్పీ ఆవిర్భావ సభ కరపత్రం ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేశంలో రాష్ట్రంలో 7శాతం లేని జనాభాకు 7శాతం పార్టీలు ఉంటే 93శాతం ఉన్న బిసి, ఎస్సీ,ఎస్టీ,మైనారిటీస్ ప్రజల కోసం స్థాపించిందే ధర్మ సమాజ్ పార్టీ అన్ని అన్నారు.ఈ సభకు మండలంలోనీ అన్ని గ్రామాల నుండి విద్యావంతులు, మహిళలుబిసి,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీస్ ప్రజాసౌమ్య ప్రేమికులు ఆవిర్భావ సభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ మండల నాయకులు ప్రశాంత్, సురేష్, చిరంజీవి, మోహన్, నరేందర్, గణేష్ మహారాజ్ లు పాల్గొన్నారు.

## జాతీయ మువ్వన్నెల జెండాలు కార్యకర్తలకు ప్రజలకు అందించిన డివిజన్ అధ్యక్షుడు జి బాబురావు

**పాల్గొన్నా రంగారెడ్డి అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్**



**రాజేంద్ర నగర్ ,సమ సమాజం:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా రాజేంద్రనగర్ బీజేపీ కార్యాలయం ముందు డివిజన్ అధ్యక్షుడు జి బాబురావు ఆధ్వర్యంలో జాతీయ పతాకాలు మువ్వన్నెల జెండా లు పోస్ట్ ఆఫీస్ లో కొని కార్యకర్తలకు ప్రజలకు అందించడం జరిగింది జాతీయ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రతీ ఒక్కరు వారీ ఇంటి పై 15 ఆగస్టు రోజున జెండా ఎగరవేయ్యాలని తెలియ చేశారు ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్ డివిజన్ ఎస్ సి మూర్చ అధ్యక్షుడు తొండుపల్లి మల్లేష్ ప్రధాన కార్యదర్శి ఇద్దప్. వేణుగోపాల్ స్వామి,పెంటయ్య, భాస్కర్ శ్రీధర్, యాదవ్ అరుణ్ ,లక్ష్మణ్ భీమయ్య గోవింద్ శశి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి

**మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమత రెడ్డి.**



**పెద్దపల్లి ,సమ సమాజం:** హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ డా,దాసరి మమత రెడ్డి జెండాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న హర్ ఘర్ తీరంగ కార్యక్రమని పెద్దపల్లి పట్టణంలో మున్సిపల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ గుండెల నిండా దేశభక్తితో తమ యొక్క ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని మున్సిపల్ వార్డ్ ఆఫీసర్, మెప్మా ఆర్ పి ద్వారా ప్రతి ఇంటికి జెండాల పంపిణీ చేయడం జరుగుతుందని, ప్రజలు తమకు అందించిన జెండాలను భద్రంగా తమ ఇంటిపై ఎగరవేయాలని, జెండాలను అగౌరపరచరాదని, మున్సిపల్ సిబ్బంది జెండాలను చెత్త ట్రాక్టర్ల ద్వారా చెత్త రిక్షాల ద్వారా తరలించవద్దని, మున్సిపల్ సిబ్బందితో భద్రంగా పంపిణీ చేయాలని, జెండాలను కింద పడేయడం చేయరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంకటేష్, కౌన్సిలర్లు, కో అప్షన్ సభ్యులకు, మున్సిపల్ సిబ్బందికి మెప్మా సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు. ప్రతిఒక్కరికి ముందస్తు స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, కౌన్సిలర్లు కో అప్షన్ సభ్యులు మున్సిపల్ మేనేజర్ శివప్రసాద్, మున్సిపల్ సిబ్బంది మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ లో చేరిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు



**పెద్దపల్లి ,సమ సమాజం:** ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పెద్దపల్లి మండలం పెద్ద బొంకూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వారు, హనుమంతుని పేటకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గులాబీ గూటిలో చేరారు. వీరిలో కల్వల లచ్చయ్య, తగరం మధునయ్య, కల్వల ఓదెలు, రామరాజు, మల్లేష్, కనకయ్య, సదయ్య,రాకేష్, అంజయ్య, అంజన్ ప్రసాద్, లక్ష్మయ్య,రవి, శంకర్, శ్రావణ్, వెంకటేష్, శంకరయ్య, ఆంజనేయులు, పోచయ్య, నవీన్, శ్రీనివాస్, గణేష్, భరత్ లకు పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి కండువా కప్పి భారత రాష్ట్ర సమితి లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బండారి స్రవంతి-శ్రీనివాస్, సర్పంచ్ మానస-సంపత్, మాజీ సర్పంచ్ సరోత్తం రెడ్డి, ఉప సర్పంచ్ కల్వల సంపత్, వార్డు సభ్యులు కలవేన రాయమల్లు, బొడ్డుపెల్లి రాజేశం, తోటపల్లి సంపత్, నాయకులు మిట్టపెల్లి నరేష్, మల్లారపు రాకేష్, కల్వల భీమయ్య, బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## గంగపుత్ర సంఘం చెక్ డ్యాం (కోనేరు) ప్రారంభం చేసిన ఎమ్మెల్యే దాసరి

**జూలపల్లి ,సమ సమాజం:** జూలపెల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో గంగపుత్ర సంఘం బోనాల జాతరలో పాల్గొని సీడీపీ నిధుల ద్వారా 3 లక్షల రూపాయలతో నిర్మించిన చెక్ డ్యాం (కోనేరు) ని ప్రారంభం చేసిన ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షుడు పెద్దపల్లి రాజేందర్, మాజీ సర్పంచ్ సత్య సాగర్, రాములు, సత్తయ్య, ఆనందం, రవీందర్, బీఆర్ఎస్ నాయకులు పురేళ్ల గంగయ్య, తొగరు శ్రీనివాస్, గడ్డమీది శ్రీనివాస్, కల్లెపల్లి లింగయ్య, జెల్ల కనకయ్య, మద్దెల నరేష్, కల్లెపల్లి నవీన్, స్వామి, నల్లల నరేష్, గున్నాల రాజు తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
RNI.TELTEL/2016/ 73311, Cell:8464816456 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in